దవాఖానలకూ కరెంటు కోతలు

నిన్న ఎంజీఎం, నేడు భువనగిరి జిల్లా దవాఖాన

- గంటకు పైగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం
- అత్యవసర సేవలకు విఘాతం.. అవస్థల్లో రోగులు
- సెల్‌ఫోన్ లైట్ల వెలుగులో సేవలందించిన డాక్టర్లు
- ఎంజీఎం ఘటనపై విచారణకు ప్రభుత్వం ఆదేశం

భువనగిరి అర్బన్ మే 22: రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని, నిరంతరాయంగా విద్యుత్తును అంది స్తున్నామని ముఖ్యమంత్రి సహా మంత్రివర్గ సభ్యులం దరూ ఓవైపు ఘంటాపథంగా చెప్తుండగా.. మరోవైపు సర్కారు దవాఖానలే అంధకారంలో మగ్గుతున్నాయి. నిన్న మంగళవారం వరంగల్ ఎంజీఎం దవాఖానలో ఐదు గంటలపాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగగా నేడు బుధవారం భువనగిరి సర్కారు దవా ఖానలో అదే సీన్ రిపీట్ అయింది. ఎంజీఎం ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించి కొన్ని గంటలు కూడా కాకముందే భువనగిరి దవాఖానలో చీకట్లు అలుముకున్నాయి. దీంతో అత్యవసర వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా దవాఖానలో బుధ వారం రాత్రి 8.00 గంటలకు విద్యుత్తు సరఫరా నిలి చిపోయింది. విద్యుత్తు లేని సమయంలో వినియోగిం చాల్సిన దవాఖానలోని జనరేటర్ సైతం మొరాయిం చింది. దీంతో దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులు, పిల్లలు తీవ్ర అవస్థలు పడ్డారు. దాదాపు గంటా 10 నిమిషాలపాటు కరెంట్ లేకపోవడంతో ఓవైపు ఉక్కపోత.. మరో వైపు చీకట్లు అలుముకోవ డంతో రోగులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. పిల్లల వార్డులో చిన్నారులు గుక్కపెట్టి ఏడ్వడం వినిపించింది. అదే సమయంలో తీవ్రమైన కడుపు నొప్పితో దవాఖా నకు వచ్చిన ఇద్దరు రోగులకు డాక్టర్లు సెల్‌ఫోన్ లైట్ల సాయంతో వైద్యం అందించారు. సెల్‌ఫోన్ వెలుగు లోనే డాక్టర్లు రోగులకు మందులు రాయడం, ఇంజె క్షన్ చేయడం కనిపించాయి. గంట తర్వాత కరెంట్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పేరుకు పెద్దాస్పత్రి అయినా సర్కారుకు పేదల పట్ల ఎందుకింత నిర్లక్ష్యం అంటూ రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అత్యవసర వైద్యం అవసర మైతే రోగుల పరిస్థితి ఏమిటని మండిపడ్డారు. దీనిపై దవాఖాన సూపరింటెండెంట్ చిన్నానాయక్‌ను వివ రణ కోరగా, పది నిమిషాలు మాత్రమే కరెంటు పోయిందని, తమ వద్ద ఆటోమేటిక్ జన రేటర్ లేదని, ఉన్న జనరేటర్‌ను ఆన్ చేయడానికి సమయం పట్టిందని తెలిపారు. పది నిమిషాల్లో జనరే టర్ ద్వారా కరెంట్ సరఫరాను పునరుద్ధించామని చెప్పుకొచ్చారు.

భువనగిరి దవాఖానలో చీకటిలోనే సూది ఇస్తున్న దృశ్యం

ఎంజీఎంలో విద్యుత్తు అంతరాయంపై దర్యాప్తు

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): వరం గల్‌లోని ఎంజీఎం దవాఖానలో మంగళవారం సాయంత్రం ఐదు గంటలపాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగిన మాట వాస్తవమేనని ప్రభుత్వం అంగీకరించింది. హైటెన్షన్ లైన్లకు, ఎంజీఎం విద్యుత్తు లైన్లకు మధ్య సాంకేతిక లోపంలో సాయంత్రం 6.15 గంటలకు కరెంట్ పోయిందని బుధవారం ఒక ప్రకట నలో తెలిపింది. హెచ్‌టీ లైన్ల మరమ్మతు అనంతరం రాత్రి 9.00 గంటలకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధ రించామని పేర్కొంది. ఈ అంశంపై రాష్ట్ర వైద్య, ఆరో గ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ఉదయం అధికారులతో సమీక్షించారు. ఎంజీఎం దవా ఖానలో జరిగిన విద్యుత్తు అంతరాయంపై 24 గంట ల్లోగా ఎంక్వైరీ నిర్వహించి నివేదిక ఇవ్వాలని, బాధ్యు లైనవారిపై చర్య తీసుకోవాలని తెలంగాణ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎం ఎస్ఐడీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆదేశించారు. దీనిపై వెంటనే స్పందించిన టీఎంఎస్ఐడీసీ ఎండీ రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో విద్యుత్తు వ్యవస్థను తనిఖీ చేసి వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని తమ ఇంజినీర్లను ఆదేశించారు.

విద్యుత్తు కోతలకు బాధ్యత ఎవరిది?: కేటీఆర్

వరంగల్ ఎంజీఎం దవాఖానలో ఐదు గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం హృదయవిదా రకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామా రావు ఆవేదన వ్యక్తంచేశారు. కేటీఆర్ బుధవారం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దవాఖానలో విద్యుత్తు కోతతో అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధులైన రోగుల ప్రాణా లకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచస్థాయి మౌలిక సదుపాయా లను కల్పించలేదని, కనీసం ఉన్న దవాఖానలను కూడా నిర్వహించలేకపోతున్నదని మండిపడ్డారు. కరెంటు కోతలు లేవని సీఎం, మంత్రులు పదే పదే చెబుతున్నా రని, కానీ ఎంజీఎంలో విద్యుత్తు కోతలకు ఎవరు బాధ్యత వహిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు.

సెల్‌ఫోన్ వెలుతురులో మందుల చీటీ రాస్తున్న వైద్యుడు

మార్పు ఇదేనా: హరీశ్‌రావు

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు విమర్శించారు. 'ఇదేనా మార్పు అంటే..?, ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..?' అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. వరంగల్‌లోని ఎంజీఎం, భువనగిరి జిల్లా దవాఖానలో విద్యుత్తు అంతరాయంపై ఆయన స్పందిస్తూ.. రాష్ట్రంలో కరెంట్ కోతలకు ఇంతకంటే నిదర్శనం ఇంకేం ఉంటుందని ప్రశ్నించారు. ఈ కరెంట్ కోతల వల్ల అత్యవసర విభాగంలో విషమ పరిస్థితిలో ఉన్న రోగులు నరకం అనుభవిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా కండ్లు తెరవాలని, రాజకీయాలు పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టి సారించాలని హితవు చెప్పారు.

చిన్నారి ఖరీదు రూ.4.5 లక్షలు

పీర్జాదిగూడ, మే 22: పసి బిడ్డలను విక్రయించే ముఠాను మేడిపల్లి పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. పీర్జా దిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రామకృష్ణనగర్ కాలనీలో ఉంటున్న ఐతె శోభారాణి (48) ఆర్ఎంపీగా పని చేస్తూ ప్రథమ చికిత్స సెంటర్‌ను(ఫస్ట్ ఎయిడ్ సెంటర్)ను నిర్వహిస్తున్నది. కొంతకాలంగా ఉప్పల్ ఆదర్శనగర్ కాలనీకి చెందిన చింత స్వప్న, రామకృ ష్ణానగర్ కాలనీకి చెందిన షేక్ సలీం పాషాతో కలిసి విజయవాడ, హైదరా బాద్ తదితర ప్రాంతాల్లోని పేద కుటుంబాల చిన్నారుల ఆచూకీ తెలుసు కొని వారికి డబ్బులు ఆశచూపి సం తానం లేని దంపతులకు విక్రయిస్తు న్నారు. విష యం తెలుకున్న ఓ స్వచ్ఛం ద సంస్థకు చెందిన మహిళలు స్టింగ్ ఆపరేషన్‌లో భాగంగా తమకు ఆడపిల్ల కావాలని శోభారాణిని సంప్ర దించా రు. శిశువుకు రూ.4.50 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. రూ.10 వేలు అ డ్వాన్స్ ఇచ్చి మిగతా డబ్బులు పాపను ఇచ్చిన తర్వాత ఇస్తామని చెప్పారు. బుధవారం శోభారాణి ఫోన్ చేయగా స్వచ్ఛంద సంస్థ సభ్యులు సెంటర్‌కు చేరుకుని విజయవాడ నుంచి తీసుకువచ్చిన పాపను చూసి మేడిపల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలా నికి చేరుకొని శోభారా ణితోపాటు సహ కరించిన స్వప్న, సలీంను అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని హైదరాబాద్ శిశు విహార్‌కు తరలించారు.

కారు డోర్‌లాక్.. ఊపిరాడక చిన్నారి మృతి

మణుగూరు టౌన్, మే 22 : ఆడు కుంటూ వెళ్లి కారులో కూర్చున్న చిన్నారి.. డోర్ లాక్ కావడంతో ఊపిరి ఆడక ప్రాణాలు విడిచింది. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణు గూరులో మంగళవారం రాత్రి చోటుచే సుకున్నది. కుటుంబ సభ్యుల ప్రకా రం.. సాంబాయిగూడెంకు చెందిన మ డకం సాయికుమార్-లిఖిత దంపతు ల కూతురు కల్నిషా అలియాస్ మిం టు (3) ఇంటి బయట తోటి చిన్నారు లతో కలిసి ఆడుకుంటున్నది. ఈ క్రమంలో రోడ్డు పక్కనే ఉన్న కారు లోకి వెళ్లింది. దానికి ఆటోమేటిక్ డోర్ లాక్ సిస్టం ఉండటంతో లాక్ పడింది. రాత్రి అవుతున్నా చిన్నారి ఇంట్లోకి రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు వెతకడం ప్రారంభిం చారు. చుట్టుపక్కల ఎక్కడా కనిపించ కపోవడంతో చివరికి రోడ్డు పక్కన ఉన్న కారును గమనించి అందులో చూడగా.. కల్నిషా స్పృహతప్పి పడి పోయి ఉంది. వెంటనే ప్రభుత్వ దవా ఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.

జ్యోతిష్యం ముసుగులో 2 కోట్ల వసూల్

వేములవాడ, మే 22: ఆయనో జ్యోతిష్యుడు. పూజలు చేస్తూ ప్రజలకు దగ్గరయ్యాడు. వివిధ వ్యాపారాల్లో పెట్టుబడి పెడుతున్నా నంటూ తన దగ్గరికి వచ్చేవారిని నమ్మించాడు. వారి నుంచి రూ.2 కోట్లు వసూలు చేసి నగదుతో ఉడాయించాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వేము లవాడలో బుధవారం ఆలస్యంగా వెలుగుచూసింది. వేములవాడలోని పాత మనోహర్ దవాఖాన ప్రాం తా నికి చెందిన ఎర్రం మహేశ్ మార్కం డేయనగర్ వీధిలో 15 ఏండ్లుగా శివ సాయిరాం పేరుతో జ్యోతిష్యాలయా న్ని నడుపుతున్నాడు. తాను వివిధ వ్యాపారాల్లో పెట్టుబడి పెడుతున్నాన ని నమ్మించి.. కొంతకాలంగా పలువు రి నుంచి డబ్బులు సేకరించాడు. ఇలా ఒకరికి తెలువకుండా మరొకరి నుంచి రూ.2 కోట్ల వరకు వసూలు చేసి.. నమ్మిన వారిని నట్టేట ముంచి ఈ నెల 3వ తేదీ నుంచి కని పించకుం డా పోయాడు. 20 రోజులుగా ఫోన్ స్విచాఫ్ రావడం, జ్యోతిష్యాలయం మూసేసి ఉండటంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

హరితహారంపై గొడ్డలి వేటు

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా బీఆర్ఎస్ హయాంలో హరితహారంలో మొక్కలు నాటి సంరక్షిస్తే, కాంగ్రెస్ సర్కారు ఆ మొక్కలపై గొడ్డలి వేటు వేస్తు న్నది. ఆకుపచ్చ సిద్దిపేట నిర్మాణమే లక్ష్యంగా నాటిన మొక్కలు నేడు చల్లదనాన్ని ఇస్తున్నాయి. కానీ, వైర్లకు చెట్ల కొమ్మలు తాకి కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందంటూ విద్యుత్తు అధికారులు, సిబ్బంది చెట్లను నరికేస్తున్నారు. విద్యుత్తు వైర్లకు తాకుతున్న కొమ్మలను మాత్రమే కొట్టా లని అధికారులు చెబుతున్నా.. సిబ్బంది పూర్తిగా నరికేస్తున్నారు. దీంతో పర్యావరణ పరిరక్షణ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. -సిద్దిపేట

అటవీ భూములు అన్యాక్రాంతం

- వంద ఎకరాల కబ్జాకు కాంగ్రెస్ నాయకుల స్కెచ్
- పాలంపల్లి, తాళ్లగూడెం, భీమారం నేతల హస్తం
- ఫేక్ డాక్యుమెంట్లతో 30 ఎకరాలపై కోర్టుకు..
- ఆ 100 ఎకరాలు మావే అంటున్న అటవీశాఖ

మంచిర్యాల, మే 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మంచిర్యాల జిల్లా భీమారం మండలం కుందారం రిజర్వ్ ఫారెస్టులో దాదాపు వంద ఎకరాలను కబ్జా చేసేందుకు కాంగ్రెస్ నాయకులు భారీ స్కెచ్ వేశారు. పోలంపల్లి, తాళ్లగూడెం, భీమారం గ్రామాల నేతలకు ఆ భూములను హస్తగతం చేసుకొ నేందుకు కుట్రపన్నుతున్నారు. ఫేక్ డాక్యు మెంట్లతో 30 ఎకరాలపై ఇప్పటికే కోర్టుకు వెళ్లారు. చెన్నూర్ ఫారెస్టు రేంజ్ పరిధిలోని భీమారం మండలం తాళ్లగూడెం గ్రామం అంకుశాపూర్ శివారులోని 140 సర్వే నంబ ర్‌లో 559 ఎకరాల అటవీ భూమి ఉన్నది. ఇందులో కొన్ని ఎకరాలను స్థానిక రైతులు ఎన్నో ఏండ్లుగా పోడు చేసుకుంటున్నారని ఆరోపిస్తూ అటవీశాఖ భూములకు ట్రెంచ్ తీసేందుకు వెళ్లిన ఫారెస్టు అధికారులను సోమవారం అధికార పార్టీ లీడర్లు అడ్డుకు న్నారు. పోడు చేసుకుంటున్నట్టు ఆధారాలు చూపించండి.. అని అడిగితే.. 'మాకు నోటీ సులు ఇవ్వండి.. మేం కోర్టుకు పోతాం' అంటూ వితండవాదం చేశారు. ఫారెస్టు ఆఫీ సర్ల విధులకు ఆటంకం కలిగించారు. ట్రెంచ్ వేసేప్పుడు తాళ్లగూడెం మాజీ సర్పంచ్ (కాం గ్రెస్ లీడర్) కుటుంబం తప్ప.. వేరే వాళ్లు ఎవ్వరూ ఇక్కడికి అడ్డుకోడానికి రాలేదని ఫారెస్టు అధికారులు చెప్తున్నారు. ఇదే మండ లంలోని అటవీ భూములను అధికార పార్టీ నాయకులు కబ్జాకు ప్రయత్నిస్తుండటంపై 'న మస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం..

మంచిర్యాల జిల్లా భీమారం మండలం తాళ్లగూడెం గ్రామం అంకుశాపూర్‌లో ఫారెస్టు హద్దురాయి (దీనికి కుడి పక్కనున్న భూమి మొత్తం అటవీశాఖదే)

100 ఎకరాలకు పక్కా స్కెచ్.. ఇప్పటికే 40 ఎకరాల్లో పాగా..

అంకుశాపూర్ శివారులోని 140 సర్వే నంబర్‌తోపాటు భీమారం మండలం పోలం పల్లిలోని 286, 292 సర్వే నంబర్లలో 30 హెక్టార్లు అంటే దాదాపు 100 ఎకరాల భూమిని కబ్జా చేసే దిశగా అధికార పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. పోలం పల్లిలో సైతం మాజీ సర్పంచ్ కనుసన్నల్లోనే ఈ తతంగం నడుస్తున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే అటు తాళ్లగూడెం, పోలంపల్లి మాజీ సర్పంచులు ఈ సర్వే నంబర్లలోనే దాదాపు 40 ఎకరాల అటవీ భూమిని కబ్జా చేసి ఆ భూములు తమవేనంటూ కోర్టులో కేసు వేసి నట్టు తెలిసింది. కోర్టు కేసులు ఉండటంతో ఇప్పుడా 40 ఎకరాల పరిస్థితి ఏమిటనే విష యంపై అటవీశాఖ అధికారులు మౌనం వహి స్తున్నారు. ముమ్మాటికీ ఆ భూములు అటవీ శాఖకు చెందినవే అంటున్నారు. న్యాయస్థానం లోనే దాన్ని రుజువు చేస్తామని చెప్తున్నారు. ఇందుకు తమ దగ్గర ఆధారాలను ఉన్నాయని చెప్తున్నారు. తాళ్లగూడెం గ్రామం అంకుశా పూర్ శివారులోని సర్వే నంబర్ 140లో 559 ఎకరాల అటవీ భూమి తప్ప, రెవెన్యూ ల్యాండ్ ఒక్క గుంట కూడా లేదని, ఈ విష యంపై ఇప్పటికే రెవెన్యూ అధికారులు సైతం స్పష్టత ఇచ్చారని చెప్తున్నారు. పోలంపల్లి శివా రులోని 286 సర్వే నంబర్‌లోని 30 ఎకరాల భూమిలో అటవీశాఖ మొక్కలు పెట్టింద న్నారు. ఆ భూమిలోని చెట్లనే దాదాపు రెండు నెలల క్రితం ఎవరో నరికివేశారని.. అందు లోనూ అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడే ఉన్నట్టు తమకు సమాచారం ఉన్నదని అటవీ శాఖ అధికారులు తెలిపారు. దానికి ఆధారాలు సేకరిస్తున్నామని, వాటిని కోర్టులో సమర్పిం చాకే ఆ 40 ఎకరాల విషయంలో స్పందిస్తా మని చెప్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో అధికార కాంగ్రెస్ నాయకులకు గతంలో భీమారం ఇన్‌చార్జి, ఎఫ్ఎస్‌వోగా పనిచేసిన ఓ అధికారి సహకరిస్తున్నట్టు తెలుస్తున్నది. ఎక్కడ ఎలా చేస్తే భూములను ఆక్రమించ వచ్చు. ఉన్నతాధికారులు వచ్చినప్పుడు ఏం మాట్లాడాలి. కోర్టులో ఎలాంటి కేసులు వేయా లని సదరు అధికారే వారిని ముందుండి నడి పిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఇంటి దొంగ విషయంలో అటవీశాఖ సైతం సీరియస్‌గా ఉన్నట్టు తెలిసింది. భూముల విషయం కొలిక్కి వచ్చాక సదరు అధికారిపై వేటు వేసే అవకాశాలు ఉన్నట్టు చెప్తున్నారు.

వారిదగ్గర ఎలాంటి ఆధారాల్లేవ్ : రత్నాకర్‌రావు, ఎఫ్ఆర్‌వో, మంచిర్యాల

అటవీశాఖ, రెవెన్యూ బార్డర్‌లో ప్రొటెక్షన్ ట్రెంచ్‌లు కొట్టమని ఉన్నతాధికారులు ఆదేశిం చారు. దాంతో అంకుశాపూర్ శివారులోని 140 సర్వే నంబర్‌లో రిజర్వ్ ఫారెస్టులో ట్రెంచ్ కొడుతున్నాం. ఆ ట్రెంచ్‌లు కొట్టే ప్పుడు ఎవరన్నా ఆర్‌వోఎఫ్ఆర్ లేదా హక్కు పత్రాలు ఉన్నోళ్లు ఉంటే వదిలేస్తాం. కానీ, ఇప్పుడు ఎవరైతే అడ్డుకుంటున్నారో వాళ్ల దగ్గర ఆర్‌వోఎఫ్ఆర్‌గానీ, హక్కు పత్రాలుగానీ ఏవీ లేవు. మంగళవారం వచ్చి అడ్డుకున్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. ట్రెంచ్ కొట్టడం మొదలుపెట్టాం. మీరన్నట్టు 40 ఎకరాలపై కోర్టులో స్టే ఉన్నది. ఆ స్టే వెకేటయ్యాకే వాటి గురించి మాట్లాడుతాం. కాకపోతే ఆ 40 ఎక రాలు కూడా అటవీశాఖ భూమి అని నిరూపిం చేందుకు ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. న్యాయస్థానంలో సమర్పించాకే తదుపరి చర్యలు ఉంటాయి.

తిమ్మాపూర్‌లో నీళ్ల కోసం నిరసన

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్‌లోని దళిత కాలనీకి తాగునీరు సరఫరా చేయాలని కోరుతూ బుధవారం మహిళలు ఆందోళనకు దిగారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన చేపట్టారు. గ్రామంలోని బావులు అడుగంటి పోయాయని, మిషన్ భగీరథ లైన్ వేయక తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండిపడ్డారు. ప్రస్తుతానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. – జన్నారం

రామగుండం గొంతెండుతున్నది

పెద్దపల్లి జిల్లా రామగుండం గొంతెండుతున్నది. డిసెంబర్ వరకు ఇంటింటికీ తరలివచ్చిన మిషన్ భగీరథ నీటితో అవసరాలు తీర్చుకున్న ప్రజలు, ఇప్పుడు మళ్లీ నీటి యుద్ధాలకు దిగుతున్నారు. రామగుండం 11వ డివిజన్ లో రెండ్రోజులుగా నీటికోసం ఇబ్బందులు పడుతున్నారు. బుధ వారం వాటర్ ట్యాంకర్ రాగానే, స్థానికులు నీటికోసం ఎగబడ్డారు. – కోల్‌సిటీ

తిరుమలలో తెలంగాణ భవనాలు: సీఎం రేవంత్

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): తిరుమల కొండపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున భవనాలు నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తి రుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనా నంతరం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రెండు రాష్ట్రాల మధ్య సత్సం బంధాలు కొనసాగాలని, రెండు రాష్ట్రాలు అభి వృద్ధిపథం వైపు ముందుకెళ్లాలని, తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్టు చెప్పారు.

తిరుమలలో మనుమడితో సీఎం

జూలైలో తెలంగాణ రాష్ట్ర పూర్తి బడ్జెట్

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ వచ్చే నెల 6 తో ముగియనుండటంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జె ట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ కసరత్తు చేస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఈ ఏడాది ఫిబ్రవరి 10న ఓట్ ఆన్ అకౌంట్ (తాత్కాలిక) బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన విషయం విది తమే. రాష్ట్ర పూర్తిస్థాయి బడ్జెట్‌ను జూలైలో ప్రవేశపెడతారు. దీనికంటే ముందు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఉభయ సభల్లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నది. జూన్ నెలాఖరు లేదా జూలై రెండో వారంలో దీన్ని ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి.

సోనియాను ఎలా ఆహ్వానిస్తారు?: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మే22 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానిస్తామంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తంచేశారు. 'ఏ ప్రాతిపదికన సోనియాగాంధీని రాష్ట్ర అవతరణ దినోత్సవానికి పిలుస్తారు? రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రభుత్వ కార్యక్రమమా? కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా? 1,500 మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నందుకు సోనియాను పిలుస్తున్నారా?' అని ప్రశ్నించారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నేత ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎలా పాల్గొంటారని నిలదీశారు.

వెయ్యికోట్ల స్కామ్‌లో ఉత్తమ్ పాత్ర: మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): సివిల్ సప్లయిస్ శాఖలో వెయ్యి కోట్ల అవినీతి జరిగిందని, ఇందులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాత్ర ఉన్నదని బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఈ స్కామ్‌కు సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని, ఈ అంశంపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని, దీనిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన చిట్‌చాట్‌లో ఏలేటి మాట్లాడారు. పబ్లిసిటీ కోసమే వ్యాఖ్యలు చేస్తున్నారని తనపై వచ్చిన విమర్శలను ఖండించారు. చర్చకు తాను ఒక్కడినే వస్తానని, ఎంతమంది వచ్చినా తాను అడిగే ప్రశ్నలకు ఉత్తమ్ సమాధానమివ్వాలని సవాల్ చేశారు.

రేపటి నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష లకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తారు. వార్షిక పరీక్షల్లోనూ విద్యా ర్థులకు ఇదే వెసులుబాటు కల్పించారు. శుక్రవారం నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:05 గంటలు, మధ్యాహ్నం 2 : 25గంటల వరకు వచ్చేవారిని పరీక్ష రాసేందుకు అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చేవారిని అస్సలు అను మతించరు. జూన్ 3 వరకు జరిగే ఈ పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2 : 30 గంటల నుంచి సాయంత్రం 5 : 30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు నిర్వహిస్తారు. మొత్తం 4.6 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 900 పరీక్షా కేంద్రాలను ఇంటర్‌బోర్డు ఏర్పాటుచేసింది. విద్యార్థులు https://tsbie.cgg.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

బీసీ సంక్షేమహాస్టళ్లకు 35.50 కోట్లు

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): బీసీ సంక్షేమ పరిధిలోని హాస్టళ్ల నిర్వ హణకు ప్రభుత్వం రూ.37.50 కోట్లను విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంక్షేమహాస్టళ్ల నిర్వహణకు బడ్జెట్‌లో 49.99 కోట్లను ప్రతిపాదించగా, అందులో 37.50కోట్లను విడుదల చేసింది.

జూనియర్ డాక్టర్లకు స్టైపెండ్ విడుదల

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ) : జూనియర్ డాక్టర్లకు చెల్లించాల్సిన స్టైపెండ్‌ను విడుదల చేసినట్టు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) వాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ రెసిడెంట్లకు స్టైఫండ్‌ను ఈ నెల 15న చెల్లించినట్టు గుర్తుచేశారు. బుధవారం జూనియర్ డాక్టర్లు సమ్మెలోకి వెళ్తున్నట్టు ఇటీవలే డీఎంఈ వాణికి నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు బుధవారం పెండింగ్ స్టైపెండ్‌ను విడుదలచేశారు.

టీఎస్ఆర్టీసీ ఇక టీజీఎస్ఆర్టీసీ

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఆర్టీసీ పేరులో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నట్టు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బుధవారం ఎక్స్ వేదికగా ప్రక టించారు. టీఎస్ ఆర్టీసీకి బదులు టీజీఎస్ ఆర్టీసీగా మారుస్తున్నట్టు ఎపేర్కొన్నారు. ఇకపై @tgsrtcmdoffice,@tgsrtchq గా మారిందన్నారు. ప్రయాణికులు, ప్రజలు తమ విలువైన సలహాలు, సూచనలతో పాటు ఏవైనా ఫిర్యాదులుంటే మారిన ఖాతాల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

'కాళేశ్వరం'పై మరో నిపుణుల కమిటీ

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలపై అధ్యయనం కోసం వివిధ విభాగాలకు చెందిన నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసేందుకు ఇరిగేషన్ శాఖ ముమ్మర కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా రాష్ట్రం తోపాటు దేశంలోని పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నది. కాళే శ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 7వ బ్లాక్‌లోని 20 నంబర్ పిల్లర్ కుంగు బాటు, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల్లోని సాంకేతిక లోపాలపై న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ ఇటీవల రాష్ట్రానికి వచ్చి వివిధ అంశాలపై విచారణ చేపట్టింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సిఫార సుల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుపై అధ్య యనం చేసేందుకు ఇరిగేషన్ శాఖతో సంబంధంలేని వివిధ విభాగాల నిపుణులతో వేర్వేరు కమిటీలను వేయాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. అందులో భాగంగా ఇరిగేషన్ అధికారులతో ఇప్పటికే ఓ కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. తాజాగా విషయ నిపుణులతో మరో కమిటీని వేసేందుకు సిద్ధమైంది. నేడో, రేపో ఈ కమిటీని ప్రకటించే అవకాశాలున్నాయి.